క్లుప్తంగా

ఎస్‌బీఐ ఖాతాదారులకు మెరుగైన సేవలు



కేక్ కట్ చేస్తున్న మేనేజర్ తదితరులు

దేవరకొండ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు దేవరకొండ ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 68ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం దేవరకొండ ఎస్‌బీఐ బ్రాంచిలో నల్లగొండ ఏఓ టీబీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్‌వీటీతో కలిసి ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. ఖాతాదారులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్, పాండునాయక్, ప్రశాంత్, చరణ్, గోపాల్, శ్రీనివాస్, శ్రీనయ్య పాల్గొన్నారు.

ఉప పశువైద్యశాలలు మంజూరు చేయాలని వినతి

గుర్రంపోడు : మండలంలోని పాల్వాయి, పిట్టలగూడెం గ్రామాల్లో ఉప పశువైద్యశాలలు మంజూరు చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను శనివారం హైదరాబాద్‌లో కలిసి కోరినట్లు ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో నాలుగు పశువైద్య కేంద్రాలు వైద్యులు లేక మూతబడ్డాయని, సిబ్బందిని నియమించాలని కోరినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కడారి అంజయ్యయాదవ్, బాబూరావునాయక్, ఎల్ఎస్ రెడ్డి, వెలుగు రవి తదితరులు ఉన్నారు.

రైల్వే అధికారులను కలిసిన నాయకులు

మిర్యాలగూడ టౌన్ : సికింద్రాబాద్ నుంచి గుంటూరు వైపు వెళ్లే రైళ్లు మిర్యాలగూడలో నిలుపుదలకు అనుమతించం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో స్టేషన్ మాస్టర్ తారకేశ్వర్‌రావును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడలో ప్రధాన రైళ్లు నిలుపుదల చేసేందుకు కృషి చేసిన నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మాలోతు దశరథనాయక్, చేగొండి మురళియాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు, కొండలు, బొర్రయ్య, సైదులు, శ్రీనివాస్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ గోవర్ధని

వేములపల్లి: అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని పిలుపునిచ్చారు. శనివారం ఆమె వేములపల్లి మండల కేంద్రంలో మాట్లాడారు. కార్యక్రమంలో చల్లబొట్ల చైతన్య, పతాని శ్రీను, పుట్ట సంపత్, పుట్ట రేణయ్య, వడ్డెగాని సైదులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



దీక్షలో మాట్లాడుతున్న సహదేవుడు

దేవరకొండ: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనిమిదేళ్ల క్రితం అనాథ పిల్లలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోతెం సహదేవుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం దేవరకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన అనాథల అరిగోస దీక్షలో ఆయన మాట్లాడారు. మంత్రివర్గ ఉప సంఘం చేసిన సిఫార్సులను వెంటనే అమలు చేయడంతో పాటు అనాథ పిల్లలకు ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పండ్ల గోపి, మాతంగి కాశయ్య, యాదగిరి, ఎదుల్ల ఎల్లయ్య, నగేష్, శ్రీను, ఆదాము, అంజయ్య, శంకర్, వెంకటేష్, ముత్యాలు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మిర్యాలగూడ: అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదని ఆరోపించారు. మండలంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా కట్టకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈనెల 3న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. పాపానాయక్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష

మిర్యాలగూడ టౌన్ : గ్రూప్–4 పరీక్ష మిర్యాలగూడ పట్టణం, మండలంలో శనివారం ప్రశాంతంగా ముగిసింది. మిర్యాలగూడ పట్టణంలోని 37 పరీక్షా కేంద్రాలతో పాటు మండలంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు పరీక్ష రాశారు. మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి పర్యవేక్షణలో వన్ టౌన్ సీఐ రాఘవేందర్, టూ టౌన్ సీఐ నర్సింహారావు, రూరల్ సీఐ ముత్తినేని సత్యనారాయణల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దేవరకొండ, కొండమల్లేపల్లి: దేవరకొండ, కొండమల్లేపల్లి మండల కేంద్రాల్లో శనివారం నిర్వహించిన గ్రూప్–4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. దేవరకొండలో 17, కొండమల్లేపల్లిలో ఒకటి చొప్పున పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో 4,944మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా ఉదయం మొదటి పేపర్‌కు 3,689మంది పరీక్షకు హాజరు కాగా 1,255మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం రెండో పేపర్‌కు 3,685మంది అభ్యర్థులు హాజరు కాగా 1,259మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాలను దేవరకొండ ఆర్డీఓ గోపీరాం పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేశారు.

నందికొండలో 971మంది హాజరు..

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో గ్రూప్–4 పరీక్షలకు 5కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1320మందిని అలాట్ చేయగా 971మంది పరీక్షలకు హాజరైనట్లు పరీక్ష నిర్వహణాధికారి పెద్దవూర తహసీల్దార్ సైదులుగౌడ్ శనివారం తెలిపారు. సమయానికి హాజరుకాకపోవడంతో నల్లగొండ, మోత్కూర్‌కు చెందిన ఇద్దరు మహిళలకు పరీక్షా కేంద్రంలోకి వెళ్లేందుకు అనుమతించలేదు.



మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల వద్ద అభ్యర్థులు

త్రిపురారంలో 965మంది పరీక్షకు హాజరు

త్రిపురారం : మండలంలో శనివారం నిర్వహించిన గ్రూప్–4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల, ఆల్ఫా ఉన్నత పాఠశాల, స్టాన్‌ఫోర్డ్ ఉన్నత పాఠశాల, లిటిల్ ఫ్లవర్ పాఠశాల, కంపాసాగర్ పరిధిలోని టీఎస్ మోడల్ స్కూల్‌లో పరీక్ష నిర్వహించినట్లు రూట్ ఆఫీసర్, తహసీల్దార్ కేసీ ప్రమీల తెలిపారు. మొత్తం 1248 మందికి 965మంది పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు.

గ్రూపు–4 పరీక్షలో అభ్యర్థుల అగచాట్లు

హాలియా : పట్టణంలో శనివారం నిర్వహించిన గ్రూపు–4 పరీక్షకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిడమనూరు మండలంలోని తుమ్మడం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల హాలియా పట్టణంలోని నిర్మల పాఠశాల్లో కొనసాగుతోంది. ఈ సెంటర్‌లో అభ్యర్థుల హాల్ టికెట్‌లో మాత్రం తుమ్మడం ఉండడంతో అనేక మంది అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు. నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి వెళ్లి చివరగా హాలియాకు చేరుకొని పరీక్ష రాయాల్సి వచ్చింది. హాలియా పట్టణంలో గ్రూపు–4 పరీక్ష నిర్వాహణకు అధికారులు ఏడు సెంటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షకు 1896 మంది హాజరు కావాల్సి ఉండగా 1531 మంది హాజరైనట్లు తహసీల్దార్ మంగ తెలిపారు.



హాలియాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పరీక్ష రాసేందుకు వెళ్తున్న అభ్యర్థులు



మిర్యాలగూడ పట్టణంలోని బకల్‌వాడీ పాఠశాల వద్ద హాల్‌టికెట్లను పరిశీలిస్తున్న

గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి: గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇంజమూరు గ్రామంలో రూ.1.69 కోట్లు, ధైర్యకుడితండాలో రూ.20 లక్షలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా చోట్ల మాట్లాడారు. ప్రభుత్వ మిషన్ భగీరథ ద్వారా తాగునీరందిస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ భవాని, సర్పంచ్‌లు చంద్రశేఖర్‌రెడ్డి, బాల్‌సింగ్, లలితాబాయి, శ్రీనివాస్‌రెడ్డి, వింజమూరి రవి, సుమతిరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కృష్ణరెడ్డి, ఉపాధ్యాయుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఇంజమూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి

మిర్యాలగూడ: అనాథ పిల్లలను కేసీఆర్ ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ కోఆర్డినేటర్ సందాల శంభయ్య అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన అనాథల అరిగోస దీక్షలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మచ్చ ఏడుకొండలుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. అనాథల కోసం గురుకుల పాఠశాలలను నిర్మిస్తామని, ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఇంతవరకు వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. మంత్రి కేటీఆర్ నాయకత్వంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి అనాథలకు స్మార్ట్ కార్డు అందిస్తామని, కుల, ఆదా సర్టిఫికెట్లు లేకుండా పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పటికైనా అనాథలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కలమెల నాగయ్య, సందాల విజయబాబు, శ్రీధర్, శివరాజు, నాగయ్య, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



దామరచర్లలో అనాథల అరిగోస దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి

మిర్యాలగూడ టౌన్: భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు బూత్ కమిటీ సభ్యులు కృషిచేయాలని కర్ణాటక రాష్ట్ర బీజేపీ విస్తారక్ ఇన్‌చార్జి గురునాథరెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్‌లో నిర్వహించిన బూత్ స్థాయి కమిటీల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత తొమ్మిదేళ్లలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. అదేవిధంగా నమో, సరళ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. ం పార్టీ కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషిచేయాలన్నారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు కొండేటి శేఖర్, సహ ఇన్‌చార్జి రవికుమార్, బూత్ అధ్యక్షులు అప్పల పాండు రంగ, బండి అభిలాష్, కృష్ణంరాజు, కంచుకొమ్ముల వేణు, నవీన్, నర్సయ్య, యామిని, రేణుక, రాజేశ్వరీ, సరిత, అమల, దాసు, ఉదయ్, విజయ్ తదితరులున్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చింతపల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన శక్తి కేంద్రాల ఇన్‌చార్జీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బూత్ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. 9 సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంక్షేమ పాలనను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు రఘురాం, సురేష్, రాములు, శ్రీనివాస్, అనిత, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



అడవిదేవులపల్లి : ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

అడవిదేవులపల్లి : గ్రామ వార్డు స్థాయి నుంచి మండల స్థాయి వరకు బీజేపీని బలోపేతం చేయాలని, కేంద్ర సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని ప్రముఖ సిని నటి, అసెంబ్లీ నియోజకవర్గ పాలక్ కవిత అన్నారు. శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు పెద్దింటి ఏడుకొండలు ఆధ్వర్యంలో మండలంలోని చిట్యాల, బాల్నేపల్లి, అడవిదేవులల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ సాధినేని శ్రీనివాస్‌రావు, మండల ఉపాధ్యక్షుడు రమావత్ రవీందర్‌నాయక్, తిరుపతి పాల్గొన్నారు.

ఛాయాదేవి మృతికి ప్రముఖుల సంతాపం



ఛాయాదేవి (ఫైల్)

నిడమనూరు : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేరెడ్డి వెంకట్రాహుల్ మాతృమూర్తి, దివంగత మేరెడ్డి మట్టారెడ్డి సతీమణి ఛాయాదేవి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఆమె మృతి చెందడంతో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు, ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, యడవెల్లి రంగశాయిరెడ్డి ఛాయాదేవి పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుమారుడు మేరెడ్డి వెంకట్రాహుల్‌ను పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు. శనివారం నిర్వహించిన అంతిమ యాత్రలో జానారెడ్డి తనయుడు కుందూరు జయవీర్‌రెడ్డి పాడెను మోశారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ బొల్లం జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, నోముల భగత్

అధికారులు విధుల్లో అలసత్వం వహించొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ పుట్టల సునీత

వేములపల్లి : అధికారులు తమ విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలే తప్పా అలసత్వం వహించొద్దని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరుకాకుండా వారి కింది స్థాయి అధికారులను పంపించడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయాధికారులు రైతులకు విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీలు నంద్యాల శ్రీరాంరెడ్డి, చల్లబొట్ల చైతన్య, సర్పంచ్‌లు అనిరెడ్డి నాగలక్ష్మి, లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

మిర్యాలగూడ: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 14లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడీయ్యయాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, నాయకులు పోలగాని వెంకటేష్‌గౌడ్, అర్జూరి శ్రీను, పాలిశెట్టి అజయ్, యరమాద కుమార్, గంగాధర్, మహేశ్వరి, సుజాత, శ్రావణి, శ్వేత, రాజేశ్వరి, దుర్గ, శైలజ, నాగలక్ష్మి, సరిత, సైదమ్మ, పద్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

'చొప్పదండి' సేవలు ఆదర్శం

పెద్దఅడిశర్లపల్లి: కరీంనగర్ జిల్లా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని పెద్దఅడిశర్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి అన్నారు. శనివారం సంఘం సభ్యులతో కలిసి కరీంనగర్ జిల్లా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులను కలిసి రైతులకు అందిస్తున్న సేవలు, నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో పెద్దఅడిశర్లపల్లి సహకార సంఘాన్ని కూడా చొప్పదండి మాదిరిగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సిరసువాడ శ్రీను, సీఈఓలు వెంకటేశ్వర్‌రెడ్డి, తిరుమలరెడ్డి, తేర మణిపాల్‌రెడ్డి, అచ్యుతకుమార్, వెంకట్‌రెడ్డి, సీతారాం, జాని తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు ప్రశంసనీయం

దేవరకొండ: సమాజంలో వైద్యుల సేవలు ప్రశంసనీయమని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. అత్యవసర సమయాల్లో సేవచేస్తూ ప్రాణాలు కాపాడుతున్న వైద్యులను ప్రతిఒక్కరూ గౌరవించాలనికోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ల సురేష్, పంతునాయక్, భాస్కర్‌రెడ్డి, కుమార్, రమేష్, చందునాయక్, నాగరాజు, సుజాత, కొర్ర గౌతమి ఉన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం దేవరకొండలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటిండెంట్ రాములునాయక్‌ను ప్రజా సంఘాల నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, బుర్రి వెంకన్న, రాజు, హరి తదితరులు ఉన్నారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లిలోని రెయిన్‌బో ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు వైద్యుల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఫర్హీన్‌సుల్తానా, ఉపాధ్యాయులు బాలయ్య, ప్రత్యూష, శైలజ, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

మిర్యాలగూడ: డాక్టర్స్ డే సందర్భంగా శనివారం లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షుడు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెంలో లయన్స్ క్లబ్ రంగాచార్యులు రంగనాయకమ్మ కంటి ఆస్పత్రిలో పట్టణంలోని వైద్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎం.రామానుజాచార్యులు, కేవీఎస్ ప్రసాద్, ముక్కపాటి వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్, జెడ్‌సీ భాగ్యలక్ష్మి, మురహరి, వైద్యులు జె. రాజు, మువ్వా రామారావు, మాధవకుమార్, నవీన్, ప్రసన్నకుమార్, శరణప్ప, కిశోర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో వైద్యులను సన్మానిస్తున్న స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ టౌన్: డాక్టర్స్ డే సందర్భంగా శనివారం వనిత డైమండ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో సబ్ డివిజనల్ పరిధిలోని ప్రభుత్వ డాక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఏరియా ఆస్పత్రి సుపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరద్, మిర్యాలగూడ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేసా రవి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మాధవకుమార్, డాక్టర్లు ముస్తాక్ అహ్మద్‌తో పాటు మరో 22 మంది డాక్టర్లను సత్కరించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పలువురు దాతల సహకారంతో అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్, వనిత డైమండ్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఆశాలత, జనరల్ సెక్రటరీ మాశెట్టి గీత, కోశాధికారి సామ సంతోషి, జోన్ చైర్‌పర్సన్ ఏచూరి భాగ్యలక్ష్మి, మురహరి, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, బీఎం నాయుడు, సామ శ్రీనివాస్, వలంటీర్లు రఫీ, మహేష్, బాల వెంకటరావమ్మ, బాల సత్యనారాయణ, కామేశ్వరమ్మ, శ్రీనివాస్ నాయుడు, బాల నాగమణి, సుజాత తదితరులున్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

హాలియా : వైద్యులు సమాజంలోని పేదలకు మెరుగైన వైద్యం అందించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఎడమకాలువ మాజీ వైస్‌చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మలిగిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో డాక్టర్లు రామచంద్రయ్య, కత్తి కోటిరెడ్డి, సురుగు నారాయణను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్య వృత్తి పవిత్రమైందని, వైద్యులు సేవాభావంతో పని చేయాలని సూచించారు. అదే విధంగా హాలియా గ్రేటర్ వాసవిక్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన యశోద మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు ఆనంద్ కుమార్, జలపాటి రాఘవేంద్రను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాధవరం నరేందర్‌రావు, బందిలి పెద్దసైదులు, కోటపాటి మధుబాబు, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కొండూరు శోభన్‌బాబు, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్ష, కార్యదర్శులు బచ్చు సతీష్, సముద్రాల అరవింద్, కోశాధికారి నేలటి శ్రీధర్, వనితా క్లబ్ అధ్యక్షురాలు మారం అనిత, క్లబ్ సలహాదారులు గార్లపాటి శోభ, కార్యదర్శి నీలా ఉష, కోశాధికారి వీరమల్ల కళావతి, బచ్చు అశ్విని, ఆస్పత్రి చైర్మన్ చేగొండి కృష్ణయాదవ్, సీకే యూత్ నాయకులు బండి రమేష్, రావులపాటి ఎల్లయ్య, బాలకృష్ణ, మల్లికార్జున్ ఉన్నారు.



హాలియాలో డాక్టర్లను సన్మానిస్తున్న వాసవిక్లబ్, వనితా క్లబ్ సభ్యులు

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

డాక్టర్స్ డే సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల సతీష్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని డాక్టర్ పాతకమూరి సూర్యనారాయణను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు దుబ్బ డేవిడ్‌రాజు, సురభి రాంబాబు, బుర్రి మొగులయ్య, రమేష్, బాబా, గిరిచారి, మల్లిఖార్జున్‌గౌడ్, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

దళితబంధు యూనిట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

దేవరకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాలకు వెయ్యి యూనిట్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్–టీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం దేవరకొండలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్–టీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో చిత్రం ప్రదీప్, దర్శనం శివ, ఎర్ర విజయ్, చిత్రం ఏసోబు, మల్లయ్య ఉన్నారు.

అడవిదేవులపల్లి డాక్టర్‌కు హైదరాబాద్‌లో సన్మానం

అడవదేవులపల్లి : అంతర్జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా శనివారం అడవిదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉపేందర్‌ను హైదరాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కత్తి జనార్దన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జనరల్ సెక్రటరి పూర్ణచందర్, అడ్వాయిజర్ కిరణ్, డాక్టర్ నిపున్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన మెస్‌చార్జీలు అమలు చేయాలి

హాలియా : సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు పెంచిన మెస్‌చార్జీలు వెంటనే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల ముగిసినా నేటికి పెంచిన మెస్‌చార్జీలు అమలు కాకపోవడం బాధకరమన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్, రమేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సంఖ్య తగ్గితే పాఠశాలల విలీనం

గుర్రంపోడు: విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను సమీప గ్రామంలోని పాఠశాలలో విలీనం చేసి బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. శనివారం గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల బీసీ కాలనీ పాఠశాలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో విలీనం చేసిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలను విలీనం చేయడం వల్ల ఒకే పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య పెరిగి తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం బలపడుతుందని అన్నారు. విలీనం తర్వాత పిట్టలగూడెం ప్రాథమిక పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు ఉన్నందున విద్యార్థుల సంఖ్యారె 60కి పైగా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం భాగం హిమజ, హెచ్ఎంలు మరెడ్డి శ్రీరాంరెడ్డి, కట్కూరి కల్పన, సర్పంచ్ పోలె రాములమ్మ రామచంద్రం, ఎస్ఎంసీ చైర్మన్ పాలడుగు చిరంజీవి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ రాము

విద్యతోనే నవసమాజ నిర్మాణం సాధ్యం



పైలాన్‌కాలనీలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు

నాగార్జునసాగర్ : విద్యతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిల్‌కాలనీలోని బాలవిహార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 82మంది విద్యార్థులకు, పైలాన్‌కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో 22మందికి, లేబర్‌కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో 12మందికి, మండల ప్రాథమికోన్నత పాఠశాల గాంధీబజార్‌లో 117మందికి, బస్టాండ్ ప్రాథమిక పాఠశాలలో 58మందికి, పెద్దవూర ప్రాథమిక పాఠశాలలో 135మంది విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం పాండురంగారెడ్డి మాట్లాడారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, రమేశ్‌జీ, నాయకులు ఆదాసు విక్రం, విష్ణుమూర్తి, తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, సుంకిశాల సర్పంచ్ జ్యోతిరామకృష్ణ, శ్రీనాథ్, ప్రసాద్ తదిరతులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకారాదు

పెద్దవూర : చదువుకు పేదరికం అడ్డుకాకూడదని, పేదరికంతో చదువుకు దూరమయ్యే విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పారిశ్రామికవేత్త బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఐఐటీలో సీటు సాధించి నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన మండలంలోని పొట్టివానితండాకు చెందిన రమావత్ శివాజీకి బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థికసాయాన్ని ఆయన అందించి మాట్లాడారు. ఆర్థిక స్థోమతలేక ఉన్నత చదువులు చదవలేక ఇబ్బందులు పడుతున్న వారిని బుసిరెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ విజయబాలవర్ధిరాజు, ఉపసర్పంచ్ దత్తు, నాయకులు బుర్రి రాంరెడ్డి, ముస్తఫా, జనార్దన్‌రెడ్డి, జ్యోతిరామకృష్ణ, రమావత్ వినోద్‌నాయక్, శ్రీనాథ్, అశోక్, రమేష్‌నాయక్, శ్రీనునాయక్, లింగయ్య పాల్గొన్నారు.